
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:8(1), August: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
*Article Received: 4th August*
*Publication Date:30th August 2021*

DOI: http://ijmer.in.doi./2021/10.08.20.1.6

# జానపదుల జాతీయాలు సామెతలు - తెలంగాణ సంస్కృతి

**Dr. M. Ramesh Babu**
Associate Professor, GDC Kukatpally, HYD,Telangana

**వ్యాస సంగ్రహం:**

జానపద విజ్ఞానం ఒక జాతి యొక్క అమూల్య సంపదలుగా గుర్తించాలి. ఆ జానపద విజ్ఞానం లో వారి భాష, భాషలోని జాతీయాలు సామెతలు కూడా ముఖ్యమైనవి. ఈ జాతీయాలు సామెతలు వారి సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, అలవాట్లు, ఆటపాటలు మొదలైన ఎన్నో విషయాలు వారి భాష ద్వారా తెలుస్తాయి. వారు నమ్మే దైవ సంబంధ గాథలు, కల్పనలు మొదలైన విషయాలు వారు వాడిన జాతీయాలు సామెతలు ద్వారా కూడా కొంత తెలుసుకోవచ్చు. జానపద సాహిత్య అధ్యయనం మరియు సామాజిక పరిశీలన పద్ధతి ద్వారా మాత్రమే వీటిని మన అర్థం చేసుకోగలం. ఇలాంటి అంశాల పరిశీలనే ఈ పత్ర ముఖ్యోద్దేశం.

**Key words:**

1. జానపద విజ్ఞానం
2. భాష – సంస్కృతి
3. తెలంగాణ సంస్కృతి
4. జాతీయాలు
5. సామెతలు

**జానపద విజ్ఞానం**

ఒక జాతి యొక్క అమూల్య సంపదలుగా గుర్తించాలి. ఇవి ఒక తరం నుండి మరొక తరానికి వారధిగా ఉంటూ, భవిష్యత్తుకు మార్గదర్శకంగా కూడా ఉంటాయి. జానపద సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, అలవాట్లు, వస్తువైవిధ్యం, ఆటపాటలు మొదలైన ఎన్నో విషయాలు వారి భాష ద్వారా తెలుస్తాయి. జానపదులు వారి శ్రామిక జీవనంలో పుట్టిన ఆటపాటలు, వారి పూర్వీకుల గురించి చెప్పుకునే వీరగాథలు, వారు నమ్మే దైవ సంబంధ గాథలు, కల్పనలు మొదలైన విషయాలు వారి భాష ద్వారానే తెలుసుకోవచ్చు. ఆధునిక అధ్యయన పద్ధతులుగా మనం చెప్పుకుంటున్న పోస్ట్ మాడ్రనిజం, పోస్ట్ స్ట్రక్చరిజం వంటి శాఖలు జానపద విజ్ఞాన అధ్యయనానికి ఎంతో ప్రాముఖ్యాన్ని ఇస్తున్నాయి.

**భాష – సంస్కృతి**

ఒక భాష ఆ జాతి సంస్కృతికి అద్దం వంటిది. ఒక భాషను పరిశీలిస్తున్నాం, లేదా ఒక భాషను నేర్చుకుంటున్నాం అంటే ఆ భాషా వ్యవహర్తల జీవన సంస్కృతి గురించి తెలుసుకుంటున్నట్లే. ప్రతి భాషలోనూ ఉండే జాతీయాలు, పలుకుబళ్ళు, సామెతలు లేదా


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:8(1), August: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
*Article Received: 4th August*
*Publication Date:30th August 2021*

DOI: http://ijmer.in.doi./2021/10.08.20.1.6


లోకోక్తులు ఆ భాషకు సహజంగా ఉండే అలంకారాలు. ఇవి ఆ భాష యొక్క ప్రత్యేక ఆస్తులుగా చెప్పవచ్చు. స్థానికంగా ఉండే సంస్కృతి తోటి, ప్రజల జీవితం తోటి వీటికి సంబంధం ఉంటుంది. ఒక విషయాన్ని తర్జుమా ( అనువాదం ) చేసినట్లుగా వీటిని ఇంకో భాషలోకి తర్జుమా చేయలేం. ఒకవేళ చేసినా కూడా కృత్రిమంగానే ఉంటుంది.

**తెలంగాణ సంస్కృతి**

తెలంగాణ అంటేనే శ్రమజీవుల సామాజిక జీవనంతో కూడిన ప్రాంతం. ఇక్కడ ప్రజల్లో కనిపించే ఆత్మీయత, మమకారం, స్వచ్ఛత, అమాయకత్వం ఇక్కడి భాషలోనూ కనిపిస్తుంది. గంగా - జమున తహజీబ్ గా ప్రసిద్ధి చెందిన ఇక్కడి సంస్కృతికి నిదర్శనం తెలంగాణ భాష. ఉర్దూతో సంగమించిన ఇక్కడి తెలుగు, 1000 సంవత్సరాల పాటు ఈ ప్రాంతాన్ని ఏలిన అసఫ్జాహీ, మొఘల్, మరియు కుతుబ్షాహీల సంస్కృతిని కూడా తెలియజేస్తుంది.

**తెలంగాణ సంస్కృతిని తెలిపే జాతీయాలు సామెతలు ఇక్కడ కొన్ని వివరిస్తాను.**

**జాతీయాలు**

తాత జాగీర్ ఇక్కడ జాగీరు అన్నది ఉర్దూ పదం, అనువంశికంగా వస్తున్న ఆస్తి అని కూడా చెప్పవచ్చు. తెలంగాణలో గ్రామ స్థాయిలో పటేలు, పట్వారి, మాలి పటేల్, కొత్వాల్, కరణం, కులకర్ణి వంటి జీతం లేని కొలువులు నిజాం పాలనలో ఉండేవి. జమీందారు, జాగీర్దార్, మక్తల్, దేశాయి, సర్దేశాయి లు తాలూకా స్థాయిలో ఉండేవారు. నిజాం రాజుకి కొంత కప్పం చెల్లించి కొన్ని గ్రామాలలో వేలాది ఎకరాలను ఆస్తులుగా పొందేవారు ఈ జాకీర్దారులు. ఈ గ్రామాలకు పెద్దగా వ్యవహరించేవారు. గ్రామాల ప్రజల యొక్క మంచి చెడ్డలు మొత్తం జాగీర్ద్యార్ చూసేవాడు. రాజుకు ఏమాత్రం సంబంధం ఉండేది కాదు కాబట్టి తెలంగాణ ప్రాంతంలో ఎవరైనా ఇష్టారాజ్యంగా వ్యవహరించిన లేదా పన్నులు కట్టకపోయినా అని ఇది నీ **తాత జాగీర్** అనుకున్నావు రా అని అనడం సాధారణంగా కనిపిస్తుంది. ఇక్కడ కేవలం **తాత జాగిర్** అన్న పదం లోనే అప్పటి పాలనా విధానాన్ని అంచనా వేసుకోవచ్చు.

**ఇలాంటిదే ఇంకొక జాతీయం**

## అగ్వకౌలు దుబ్బ శెల్క:

ఇది కూడా ఉర్దూ తెలుగు భాషా కలయికతో ఏర్పడ్డ జాతీయం. తెలంగాణ పల్లెటూర్లలో భూమి లేని రైతులు భూమి ఉన్న వారి దగ్గర నుంచి భూమిని కౌలుకు తీసుకోవడం పండిన పంటలో కౌలు చెల్లించడం సాధారణమే. అగ్వకౌలు అనగా తక్కువ కౌలుకు ఆశపడి కౌలు మాట్లాడుకుని తీరా భూమి దగ్గరికి వెళ్ళాక అది దుబ్బచెలుకగా అనగా సారం లేని నేలగా గుర్తిస్తే చెప్పే సందర్భంలోనిది ఈ జాతీయం అనగా ఆశకు పోయి ఆగమైన సందర్భాన్ని వివరిస్తుంది ఈ జాతీయం

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:8(1), August: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 4th August
Publication Date:30th August 2021
Cover Page
DOI: http://ijmer.in.doi./2021/10.08.20.1.6

## ఊదు పొగేసుడు

ఈ జాతీయం కూడా తెలంగాణ సంస్కృతిని తెలిపేది ఊదు అనే పదార్థాన్ని మండించడం ద్వారా పొగ వస్తుంది. ముఖ్యంగా తెలంగాణలో ఎక్కువగా జరుపుకునే మొహర్రం పండుగ సందర్భంగా పీరును కొలవడం ఒక ప్రత్యేక ఆచారం. దీనికి ఊదు యొక్క పొగతో పూజిస్తారు. దేవుని ప్రసన్నం చేసుకోవడం లేదా ఇద్దరు వ్యక్తుల మధ్య అయితే వ్యక్తిని రెచ్చగొట్టడం, రాజీ రాకుండా చేయడం వంటి సందర్భాలలో ఈ జాతీయాన్ని వాడుతారు.

## తూముకాడి పొలం:

తెలంగాణలో వ్యవసాయం ఎక్కువగా చెరువుల మీదనే ఆధారపడి ఉంటుంది. ఇప్పటికీ కూడా చెరువుల నీళ్లు వదలడానికి తూములు ఉంటాయి. ఈ తూముల దగ్గర పొలాలు ఎప్పటికీ నీటి వసతితో ఉంటాయి. కాబట్టి మంచి విలువైన లేదా కలిసి వచ్చే అంశం ఉన్నప్పుడు తూముకాడి పొలం తీరుగా అన్న జాతీయాన్ని వాడుతారు.
తెలంగాణ జాతీయాలలో పశుపక్షాదులను కూడా పోల్చుతూ చెప్పడం కనిపిస్తుంది ఉదాహరణకు

## దాపటెద్దు ఓపిక:

వలపల దాపల అన్న పదాలు బండికి గాని నాగలికి గాని కట్టే ఎద్దులను సూచించే పదాలు దాపల అనగా ఎడమవైపు దాపటెద్దు అనగా ఎడమవైపు కట్టేయెద్దు. సాధారణంగా హుషారైన, బలమైన, పనిమంతురాలైన ఎద్దును ఎడమవైపుకు కడతారు. ఎందుకనగా దానికి పగ్గం కూడా ఉంటుంది. దాన్ని సవరిస్తూ ముందుకు తీసుకెళ్తుంది దీనికి ఓపిక కూడా ఎక్కువ ఉంటుంది. అందుకే పనిమంతులైన ఓపిక ఉన్న వ్యక్తులను వాడికి

దాపటి ఎద్దు ఓపిక అంటారు ఇలాగే **నల్లికుట్లోడు, బూడిదల పన్న కుక్క, గడ్డివాము కాడ కుక్క, దున్నపోతు మీద వాన, బురద పాము, బుడబుంగ, వనం విడిచిన కోతి, కోడి మెదడు** వంటి జంతువుల పదాలతో జాతీయాలతో మనుషుల స్వభావాన్ని వివరిస్తారు ఇలా ప్రతి జాతీయం లో స్థానిక మట్టి వాసన, సంస్కృతి ఉంటాయి. చేయి తిరిగిన రచయితలు ఇలాంటి జాతీయాలతో కూడిన భాషను వాడుతారు. తెలంగాణలో **ఆచార్య పి యశోద రెడ్డి గారు కథలలో, వానమామలై వరదాచార్యులు గారి కావ్య రచనలో** తెలంగాణ జాతీయాల సౌందర్యాన్ని మనం చూడవచ్చు

## సామెతలు

జానపద వచన శాఖలో ప్రధానమైన అంశం సామెత. ప్రజల జీవితంలో సామెతలకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. అల్పాక్షరాలలో అనాల్పార్థ రచన అన్నట్లుగా జీవిత సారాన్ని మొత్తం ఈ సామెతలు వివరిస్తున్నట్లు ఉంటాయి. సునిశితమైన హాస్యం, వ్యంగ్యం సామెతల ప్రత్యేకతలుగా చెప్పవచ్చు. ఇంగ్లీషులో PROVERB గా చెప్పబడే ఈ సామెతలు కూడా ఒక భాష యొక్క ఆస్తిగా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:8(1), August: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
*Article Received: 4th August*
*Publication Date:30th August 2021*

DOI: http://ijmer.in.doi./2021/10.08.20.1.6

చూడాల్సిందే. ప్రతిభాషకు ప్రత్యేకమైన ఈ సామెతలు సంక్షిప్తత, సరళత, సరసత తో పాటుగా ఆ భాషా వ్యవహర్తల సహజత్వం సామెతలలో చూడవచ్చు. సామెతలు స్పృశించని అంశం కనిపించదు. పుట్టుకనుండి చావు వరకు సందర్భాన్ని బట్టి వివరించే సామెతలు వేలు కాదు లక్షల్లో ఉంటాయి. అందుకే వీటిని ఆ భాష యొక్క ప్రత్యేక ఆస్తిగా చెబుతాం. ఆశ్చర్యం. అద్భుతం. సుఖం, దుఃఖం, బడి, గుడి, గడి, దైవం, దయ్యం ఏదైనా సామెతల్లో ప్రత్యేకంగా ఒదిగిపోతుంది. ఎంతో క్లిష్టమైన విషయాన్ని కూడా ఒక చిన్న సామెత ద్వారా ఎంతో విపులంగా చెప్పవచ్చు. అందుకే మాటకు సామెత సొంపునిస్తుంది, బలం ఇస్తుంది అంటారు. సామెతలలో మానవ స్వభావ చిత్రణ, లోకజ్ఞత, హెచ్చరిక, సలహా, మంచి చెడ్డలు వంటి అంశాలు ఎన్నో ఉంటాయి. ఒక భాషలోని సామెతలను పరిశీలిస్తే, ఆ భాషా వ్యవహర్తల సామాజిక జీవనాన్ని అర్థం చేసుకోవచ్చు.

ఉదాహరణకు భారతీయ సంస్కృతిలో కుటుంబానికి ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. మన తెలంగాణ భాషలో ఈ కుటుంబం ఆధారంగా చేసుకొని ఉన్న సామెతలను పరిశీలిస్తే, ఇక్కడి సంస్కృతిని కూడా మనం అర్థం చేసుకోవచ్చు

**పిల్లలు లేని ఇల్లు విరిల్లేని కొట్టం లాంటిది**

**కంచలేని ఇల్లు చేను తల్లి లేని పిల్ల**

**తల్లి లేని పిల్ల దయ్యాల పాలు**

పై సామెతలలు తల్లి యొక్క ప్రాధాన్యతను వివరిస్తాయి.

**తండ్రి చస్తే పెత్తనం తెలుస్తుంది**

**తండ్రి పోతే తరం పాయె**

అన్న ఈ సామెతలలో తండ్రి ప్రాధాన్యత తెలుస్తుంది. ఇక భార్యాభర్తల విషయానికొస్తే **ఆలుమగల కలహం అన్నం తినేదాకనే**

**ఆలుమగల లొల్లి అద్దం మీద ఆవగింజ** అంటారు

అలాగే అత్తగారి మీద వచ్చిన సామెతలను పరిశీలిస్తే

**అత్తమీది కోపాన బిడ్డను కుంపట్ల ఎత్తేసి అన్నట్లు ఉన్నది**

**కోడలు కొంప ప్రవేశం, అత్త అడివి ప్రవేశం**

**వంగలేని అత్త లేవలేని కోడలు** ఇలా అనేక సామెతల్లో అత్తా కోడళ్ళ అనుబంధాన్ని తెలుసుకోవచ్చు.

**బావా బావా అని చూడబోతే రావా రావా అంటూ కొంగు పట్టుకు లాగాడట** పెద్దవారిని గూర్చి చెప్పేటప్పుడు

**పెద్దల మాట సద్ది మూట**

**ఇంటికి అవ్వ కొలతకు తవ్వ** అన్న సామెతలు తెలంగాణలో విరివిగా వినబడతాయి

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:8(1), August: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
*Article Received: 4th August*
*Publication Date:30th August 2021*
DOI: http://ijmer.in.doi./2021/10.08.20.1.6

ఇక మత విషయం కొస్తే తెలంగాణలో గ్రామ దేవతలైన పోచమ్మ, మైసమ్మ, బాలమ్మ, ఎల్లమ్మ వంటి దేవతలు పూజలు అందుకుంటారు. వీరంతా మహిమగల దేవతలుగా భావిస్తారు. ప్రత్యేక గుళ్ళు, గోపురాలు, పూజారులు, ఉండనప్పటికీ జానపదులు నిరాడంబరంగా వారిని పూజించి వాటికి నైవేద్యం పెట్టి ఎంతో భక్తి శ్రద్ధలతో చూసుకుంటారు. వీరిపై ఎన్నో సామెతలు తెలంగాణలో వినిపిస్తూ ఉంటాయి. ఉదాహరణకు

**పోచమ్మ ముక్కు తేరింది బిడ్డల ఆపద తీరింది**

**పోచమ్మ గుడి మైసమ్మ మాయం చేసింది**

**అగడవాలని పోచమ్మ ఈదుల గుడిసె వేసింది** అన్న సామెతలు తెలంగాణ అంతట వినిపిస్తాయి. గ్రామంలోని ఇతర దేవతల గురించి చెప్పేటప్పుడు

**పెరుమాళ్ళకైనా పెట్టేవాడే చుట్టం**

**ఆపదమొక్కులు సంపద విడుపులు**

**దేవుడు లగాయించే దశకులాయించె**

**సంక్రాంతి సాల్కు ఒక పారే**

**ఉన్ననాడు ఉగాది లేని నాడు శివరాత్రి**

**వినాయకుడి ముందు పల్లేరు కాయలు పూసినట్టు**

**ఉన్ననాడు ఉట్ల పండుగ లేని నాడు లొట్ల పండుగ** అన్న సామెతలు పండుగలు గూర్చి తెలంగాణలో వివరిస్తాయి

సామెతలు మరో ప్రధాన అంశం హితవులు. అంటే మంచి మాటలు. సామెత రూపంలో ఎన్నో మంచి మాటలను మనము గ్రామాల్లో వింటూ ఉంటాం. ఉదాహరణకు

**తొందరపడితే బొందల పడతం**

**అప్పు లేని గూడు గుప్పడైన చాలు**

**ఉపాయం లేని వాడు ఉపోసముంటడు**

**మంచం ఉన్నంత కాలు సాపుకోవా**

**వేలు వంగితే గాని వెన్నరా**

**వచ్చిన మాట చచ్చినా పోదు.**

**ఉన్న ఊరు కన్నతల్లి**

**దాచిన సొమ్ము, దెయ్యాల పాలు**

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:8(1), August: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
*Article Received: 4th August*
*Publication Date:30th August 2021*

DOI: http://ijmer.in.doi./2021/10.08.20.1.6

ఇట్లా వేలకు వేల ఉదాహరణలు మనం చెప్పవచ్చు

సామెతలలో ప్రధానంగా వాడే జానపద విజ్ఞానాన్ని కూడా ఈ సామెతలలో చూడవచ్చు ఉదాహరణకు కాలాల గురించి చెబితే

**భరణి కురిస్తే ధరణి**

**కత్తెర వాన కనకపు పంట**

**ఆరుద్ర లో వాన అదను వాన**

**ఉత్తర చూసి ఎత్తర గంప**

**చిత్తలో చిత్తం వచ్చిన చోట పడుతుంది**

అంటూ కార్తుల గురించి వాటి స్వభావాల గురించి చెప్తారు అలాగే వైద్యం గురించి చెప్పేటప్పుడు

**ఒకరిద్దరిని చంపితే గాని వైద్యుడు కాదట**

**వైద్యుడు రోగాలు కోరును, వైశ్యుడు కరువుకోరు**

**తల్లికి బొల్లి ఉంటే బిడ్డకు సుక్కుంటుంది**

**పడిశం 10 రోగాల పెట్టు**

**మనోవ్యాధికి మందు లేదు**

**అరగడియ భోగం 6 నెలల రోగం**

అంటూ వైద్యానికి సంబంధించిన అంశాలను కూడా సామెతలు మనం చూడవచ్చు. ఇలా ఒకటేమిటి సామెతల్లో ఇమడని అంశం లేదు. సామెతల్లో చెప్పని విషయం లేదు. అందుకే నిత్యజీవితంలో భాషా సంపదను పెంచుకోవడానికి సామెతలు జాతీయాలు ఎంతో ఉపకరిస్తాయి. సంస్కృతి సంప్రదాయాలను ఒకతరం నుంచి ఇంకో తరానికి కాపాడుకుంటూ తీసుకెళ్తున్నట్లే, ఈ భాషా సంపదల్ని కూడా భాషా సాంప్రదాయాన్ని కూడా ఒక తరం నుంచి ఇంకో తరానికి అందించినప్పుడే భాష పది కాలాలపాటు మన్నుతుంది, విస్తరిస్తుంది, నిలబడుతుంది.

**ఆధార గ్రంథాలు**

1. ఆర్ .వి .ఎస్ సుందరం - ఆంధ్రుల జానపద విజ్ఞానం ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి హైదరాబాదు 1983
2. సాహితీ దుందుభి - తెలుగు అకాడమి 2021 ( తెలంగాణ డిగ్రీ ద్వితీయ భాష తెలుగు పాఠ్య పుస్తకం)
3. నవోదయం – తెలుగు అకాడమి 2020 ( తెలంగాణ ఇంటర్మీడియట్ ద్వితీయ భాష తెలుగు పాఠ్య పుస్తకం )